the timbaktu collective

life, we celebrate you

టింబక్టు కలెక్టివ్

# చిన్నారి నేస్తం

సంచిక : 31 పుటలు : 24 సెప్టెంబర్ - అక్టోబర్ 2025




చిగురు

ఆకర్షణీయం | ఆహ్లాదకరం | ఆసక్తికరం | అమూల్యం | అపురూపం

పిల్లల కోసం పిల్లల ద్వారా రూపొందించిన పత్రిక!

the timbaktu collective
life, we celebrate you

టింబక్టు కలెక్టివ్
చైల్డ్ లైన్ నెంబరు
9704039108



## పత్రిక కోసం సహాయ సహకారాలు

సహకారం: చిగురు టీం

ముఖచిత్రం, డిజైనింగ్: అడవి రాముడు

బొమ్మలు : బాలల సంఘాల పిల్లలు, మిళిత పిల్లలు

సంపాదకీయం :







ప్రియమైన మిత్రులారా!
అందరికీ శుభాకాంక్షలు.

## సంపాదకీయం

### పాట

సంఘంలో అంటుందిరా చిన్నా
సంఘంలో పాట ఉందిరా
ఆడుతూ ..పాడుతూ ..
నవ్వుతూ సంఘానికిని వెళ్లాలి...

కమ్మని కథలంటేనే చిన్నా
జరిగిన సంగతులే కదా
నీ సంగతులన్నీ నా సంగతులన్నీ
రేపటి కథలే కదా...

ఆడే ఆటలన్నీ చిన్నా
ఓటమి – గెలుపులే కదా
ఓటములైనా గెలుపులైనా
మన స్నేహితులే కదా...

ఊహించి కథ రాయరా చిన్నా
బొమ్మలు వేసి చూపరా
పొడుపు కథలు చదివి చెప్పి
ఆనందించరా చిన్నారి...


కె. మిథున్, 8వ తరగతి, సికె పల్లి.
ఎ.మోక్షిత, 9వ తరగతి, దామాజిపల్లి .

కృతజ్ఞతలతో...
మీ సంపాదక బృందం.

ప్రైవేట్ సర్క్యులేషన్ కోసం మాత్రమే

the timbaktu collective
life, we celebrate you

# ఇది నా పుస్తకం



నా పేరు:........................................

తరగతి:..........................................

బాలల సంఘం:...............................

గ్రామం:........................................

మండలం:.....................................



## ఇందులో

1. గుణింతాలతో కథ : సింహం - మేక .........05
2. సూక్తులు - పొడుపు కథలు.....................06
3. మేము రాసిన కథ: తెలివైన స్నేహితుడు .....07
4. గేయాలు.........................................08
5. బొమ్మకు రంగులు వేద్దాం!.....................09
6. బాలసాహిత్యం.................................10
7. జనరల్ నాలెడ్జ్: అంబేద్కర్..................11
8. బాలల హక్కులు: స్ఫూర్తి .....................12
9. నీరు - ప్లాస్టిక్ ..................................14
10. పాట- మా బడి...............................15



జ్యోత్స్న, ఎనిమిదో తరగతి, భూచర్ల, వెన్నెల బాలల సంఘం



స్పందన, 9వ తరగతి , పాలవెల్లి బాలల సంఘం

11. కథకు బొమ్మ:...................................16
12. ఊహావిహారం మరియు సైన్సు .............17
13. ఇంగ్లీష్ మరియు తెలుగు కథ................18
14. లాజికల్ రీజనింగ్.............................19
15. ఇంగ్లీష్ - వింగ్లీష్............................20
16. నేను గీసిన చిత్రం............................21
17. నేను గీసిన చిత్రం............................22
18. ఋతువులు - మార్పులు ..................23
19. పిల్లల కార్యక్రమాలు .........................24



హెచ్. యోగేష్ , 9వ తరగతి,
తిమ్మాపురం, పావురం బాలల సంఘం

కింది గుణింతాలను కలుపుతూ పదాలను రాద్దాం!.

మే – ఘం ______
మే – ము ______
మే – లు ______
మే – ళం ______
మే – డ ______

మే – త ______
మే – ళా ______
మే – క ______
మే – కు ______


కింది పదాలను గీతలకు తగిన విధంగా రాద్దాం!

కొంప కొంచెం

కొంత కొంప

కొండ కొంగ





## సింహం - మేక

అనగనగా ఒక అడవిలో ఒక సింహం ఉండేది.ఒక రోజు దానికి బాగా ఆకలి వేసింది.

అది అటు ఇటు తిరుగుతూ, ఏదైనా తినేదానికి వెతుకుతుండింది.

కాసేపటికి, ఒక కొండ మీద మేత తింటూ మేక కనపడింది.

సింహం తన మనసులో దురాలోచనతో, అది మృదువుగా పిలిచింది. "మేకా! నీకు ఆకలిగా లేదా?"

"ఆకలిగా ఉంది గదా! అందుకే ఈ మేత తింటూ ఉండేది." అంది మేక.

" కొండ కింద మైదానంలో మేత చాలా మృదువుగా, రుచిగా ఉంటుంది. రా మేకా, తిందువు !" అంది.

మేక తెలివిగా "సింహమా! ఆ రుచిగల మేతను మీరు తినండి. నేను దిగితే, మీకు తినడానికి సరిపోతుందో లేదో !" అని మేక తల ఊపి మరో వైపు నడిచిపోయింది.

సింహం కోపంతో మైదానంలో తిరుగుతూనే.. ఉండిపోయింది.



## పొడుపు కథలు,చిలిపి ప్రశ్నలు ...

1. 32 సభ్యుల మధ్య ఒక నాట్యగత్తె నాట్యం చేస్తుంది .

2. ముఖం ఉండదు కానీ బొట్టు పెట్టుకుంటుంది ఏమిటి?

3. ఇంటి వెనుక ఇంగువ చెట్టు ఎంత నరికిన గుప్పెడు కాదు ఏమిటి?

4. తినడానికే కొంటాము కానీ దానిని తినం ఏమిటి?

5. కాలు లేని వాడు కాశి దాకా పోయాడు?

6. తల నుండి పొగ చిమ్ముతుంది భూతం కాదు, కన్నులు ఎర్రగా ఉండు రాక్షసి కాదు, పాకుతూ పోతుంది పాము కాదు, ఏమిటది?

7. ఆకులు లేని అడవిలో జీవం లేని జంతువు జీవాలను వేటాడుతుంది?

8. ఆరు ఆమడల దూరము నుండి అల్లుడు వస్తే అత్తగారు విత్తు లేనికూర వడ్డించింది?

9. ఎగిరితే ఎగురును, పోయినా పోవును, నడిచినా నడుచును, నోట మాట లేదు?

10. పొద్దున్నే నాలుగు, మధ్యాహ్నం రెండు, సాయంత్రం మూడు ఏమిటి?

బి.సాత్విక, వి.జోష్న, మునిమడుగు, పెనుకొండ మండలం
ఆర్.ఈక్షిత, ఎం.షర్మిల, ఆర్.దినేష్, ఒంటి కొండ,
నెమలి బాలల సంఘం, బి.హర్ష, చిన్నపరెడ్డిపల్లి
ఎం.అస్మిత. గంగినేపల్లి .



జవాబులు:1. నాలుక 2. గడప.3. పొగ గొట్టం 4. కంచము, ప్లేట్ 5. పాము 6. రైలు.7. దువ్వెన 8. పుట్టగొడుగు.9. నీడ 10. పిల్లలు .పెద్దలు. ముసలి వాళ్లు



మునిమడుగు గ్రామము , బాలల సంఘం నందు బిటుబి పిల్లల పుస్తక పఠనం కొత్త పద్ధతిలో ...






కె.హేమంత్, ఏడవ తరగతి, తాబేలు బాలల సంఘం



ముష్టికోవెల గ్రామము నందు పిల్లల చదువులు మరియు కథలు..

# సంతోషం



## తెలివైన స్నేహితుడు

అనగనగా ఒక ఊరిలో బాలు అనే అబ్బాయి ఉండేవాడు. అతనికి రాజు అనే మంచి స్నేహితుడు ఉండేవాడు. వాళ్లిద్దరూ ఎప్పుడూ కలిసి ఆడుకునేవారు, చదువుకునేవారు.

ఒకరోజు బాలు, రాజు ఇద్దరూ అడవికి వెళ్దాం అని నిర్ణయించుకున్నారు. అడవిలోకి వెళ్లిన తర్వాత వారు చాలా జంతువులను చూశారు .

కుందేళ్లు, జింకలు, పక్షులు అన్నీ స్నేహంగా కలిసి జీవిస్తున్నాయి. అది చూసి వాళ్లిద్దరూ చాలా సంతోషపడ్డారు.

కొద్దిసేపటికి వాళ్లు ఒక గుహ కనిపెట్టారు. “ఇందులో లోపల ఏముందో చూద్దామా?” అని బాలు అన్నాడు. రాజు అంగీకరించాడు. ఇద్దరూ జాగ్రత్తగా గుహలోకి వెళ్లారు.

అకస్మాత్తుగా లోపల నుండి ఒక సింహం గర్జించింది! వాళ్లిద్దరూ భయంతో వణికిపోయారు. సింహం వారిని చూసి వెంటపడింది!

బాలు, రాజు ఇద్దరూ పరిగెత్తారు పరిగెత్తారు... కొద్ది దూరం పరిగెత్తాక రాజు అలసిపోయి ఆగిపోయాడు. సింహం దగ్గరపడుతోంది!

అప్పుడు బాలుకు ఒక మంచి ఆలోచన వచ్చింది. అతను దగ్గరలో ఉన్న పెద్ద చెట్టుపై ఎక్కిపోయాడు.రాజు మాత్రం దిగువనే ఉన్నాడు. సింహం రాజువైపు దూసుకొస్తోంది.

బాలు వెంటనే తన తెలివితో చెట్టుపై నుండి ఒక పెద్ద దారపు పొలం (వల) వేశాడు. అది సింహం మీద పడి ఇరుక్కుపోయింది!

సింహం బయటపడలేకపోయింది. బాలు, రాజు ఇద్దరూ ఊపిరి పీల్చుకున్నారు. తర్వాత సింహం అక్కడి నుండి పారిపోయింది.

వాళ్లిద్దరూ నవ్వుకుంటూ, సంతోషంగా తమ ఊరికి తిరిగి వెళ్లారు. ఆ రోజు వాళ్లిద్దరికీ ఒక మంచి పాఠం తెలిసింది.

“ప్రమాదం వచ్చినప్పుడు భయపడకుండా ఆలోచిస్తే పరిష్కారం దొరుకుతుంది.” అని.

ఎం.ప్రసూన, 8వ తరగతి
వీరనారి బాలల సంఘం,
పి.కొత్తపల్లి.

కింది గేయాలను అభినయంతోటి బాగాపాడుదాం!.
మనకు నచ్చిన లయతోటి ఎక్కువ సార్లు పాడుదాం!

## గేయం



గర్విత, బస్సేపల్లి, బృందావనం బాలల సంఘం

వానలు వానలు వానాకాలం
పగలు రాత్రి తడిపే కాలం
పొద్దే తెలియని మబ్బుల కాలం
చెరువులు నదులు నిండే కాలం

కప్పల అరుపులు వినే కాలం
బెక బెక కప్పల అరుపుల కాలం
పాత మిద్దెలు కూలే కాలం
పక్షుల గూళ్ళు తడిచే కాలం

పేపర్ పడవలు కదిలే కాలం
ఉతికిన బట్టలు ఆరని కాలం
ఎరువులు పొలాలకు వేసే కాలం
గొడుగులు తలపై విచ్చేకాలం

గోడలు తడిచి కూలే కాలం
పని దొరికితే పండగ కాలం
పని లేకుంటే పస్తుల కాలం

బి.రమ్య ఏడో తరగతి, టి.భారతి, 6వ తరగతి
హెచ్.గణేష్, ఏడవ తరగతి, యం.పుష్పలత
8వ తరగతి, హెచ్.జాహ్నవి 9వ తరగతి







దీపావళి పండుగ
దీపాల పండుగ

పిల్లలందరూ కలిశారు
దీపాలను తెచ్చారు

దీపాలను వెలిగించారు
టపాసులు కాల్చారు

పాత రోజులు పోయాయి
కొత్త రోజులు వచ్చాయి

– పెనుకొండ మండలం, ఫెడరేషన్



దసరా పండుగ వచ్చెను
బడికి సెలవులు తెచ్చెను

పొద్దున మేము లేచాము
ఇల్లూ వాకిలి కడిగాము

కొత్త బట్టలు తెచ్చాము
స్నేహితులందరూ కలిశాము

సంతోషంగా ఆడాము
పిండి వంటలు చేశారు


కుటుంబమంతా తిన్నాము
సంతోషంగా ఉన్నాము.

యస్.దీక్ష,
బి. సుబ్రహ్మణ్యం
రామగిరి మండలం
ఫెడరేషన్



కింది బొమ్మకు నచ్చిన రంగులు వేద్దాం!
బొమ్మ మొత్తం రంగులతోటి నింపుదాం!





# పదవినోదం



| | | | | | |
|---|---|---|---|---|---|
| ■ | 1 రా | | 2 దు | 3 న | |
| 4 వా | | ■ | | | ■ |
| 6 క | | | ■ | 7 రం | |
| | ■ | ■ | 8 ని | ■ | ■ |
| ■ | 9 గాం | | | | 10 తి |
| 11 సా | | | | ■ | |

## ఆధారాలు

**అడ్డం :**

1. కళేబరాలను పీక్కు తినేది. (3)
3. కుక్కలాంటి జంతువు మొదటి అక్షరం మారింది. (2)
6. "పొట్ట"మరో విధంగా (3)
7. ఒక అప్సరస (2)
9. అక్టోబర్ 2 ప్రాముఖ్యత?( 5)
11. సూర్యుడు అస్తమించే సమయాన్ని ఏమంటారు.(4)

**నిలువు:**

1. దశరథుని పెద్ద కుమారుడు.(3)
2. ఈదురు గాలులకు లేచేది. (2)
3. పట్టణానికి మరో పేరు. (3)
4. సమాచార సేకరణను ఏమంటారు.(3)
8. నిప్పులాంటిది.(2)
9. దెబ్బ, గాటు .....
10. మెక్కు, గతుకు.....

రచన: అలివేలమ్మ, చిగురు .

# గేయం



చేతి గాజులు గలగల
గుడిలో గంట గణ గణ




పారే ఏరు జలజల
పాకే పాము చరచర



రైలు ఇంజను చుక్ చుక్
సైకిల్ బెల్ ట్రింగ్ ట్రింగ్

అన్నిటిలో ఉన్నది చప్పుడు
చప్పుడు క్రమమే సంగీతం

రచన: గంగమ్మ, టీచర్ ,
చెన్నేకొత్తపల్లి , టింబక్టు కలెక్టివ్



# కమలం

రాము, కమలం, తామర
ఇది వారి గులాబీ పూల తోట.
తోటలో ఒక కొలను ఉంది.

ఆ కొలనులో ఒక తామరతూడ ఉంది.
ఒక రోజు ఆ తామరతూడకు
ఒక అందమైన పువ్వు పూసింది.

"అమ్మా, చూడమ్మా!
ఎంత పెద్ద గులాబీ పువ్వు!" అంటూ
రాము ఆనందంగా అరిచాడు.

"అహహా! అది గులాబీ పువ్వు కాదు,
తామర పువ్వు. దానిని కమలం
అని కూడా అంటారు."

భలే ! భలే ! నీ పేరే అమ్మా !"
అవును, "కమలం అంటే తామర"
అంది అమ్మ ఆనందంగ.

రచన: రాధ మండువ, రిషీవ్యాలీ స్కూల్

## చిన్న లెక్కల కథలు!

2 వస్తువులు = 1 జత

– రెండు చెప్పులు కలిస్తే ఒక జత అవుతాయి!

12 వస్తువులు = 1 డజను

– పన్నెండు ఆపిల్లు కలిస్తే ఒక డజను అవుతుంది!

12 డజనులు = 1 గ్రోసు

– పన్నెండు డజన్లు కలిస్తే ఒక గ్రోసు అవుతుంది!

20 వస్తువులు = 1 స్కోరు

– ఇరవై బంతులు ఉంటే అది ఒక స్కోరు అంటారు!

24 కాగితములు = 1 దస్తా

– ఇరవై నాలుగు కాగితాలు కలిస్తే ఒక దస్తా అవుతుంది!


20 దస్తాలు (480 కాగితములు) = 1 రీము

– ఇరవై దస్తాలు కలిస్తే ఒక రీము అవుతుంది!

500 కాగితములు = 1 వ్యాపార రీము

– ఐదు వందల కాగితాలు ఉంటే అది వ్యాపార రీము అవుతుంది!

## పిల్లలందరూ తమ హక్కులను పొందాలి!




## నియమాలు ఏమి లేవు, సరదాగా చదువుదాం!




తెలుసుకుందాం ..

ప్ర: జాతీయ పక్షి ఏది?
జ: నెమలి

ప్ర: జాతీయ జంతువు ఏది?
జ: పులి

ప్ర: జాతీయ పుష్పం ఏది?
జ: కమలం



ప్ర: జాతీయ ఫలం ఏది?
జ: మామిడి పండు

ప్ర: జాతీయ క్రీడ ఏది?
జ: హాకీ

ప్ర: మన దేశ రాజధాని ఏది?
జ: న్యూ ఢిల్లీ

ప్ర: మన రాష్ట్ర భాష ఏది?
జ: తెలుగు

ప్ర: మన గ్రహం పేరు ఏమిటి?
జ: భూమి

ప్ర: మన దేశపు కరెన్సీ ఏది?
జ: రూపాయి

ప్ర: మన దేశపు మొదటి రాష్ట్రపతి ఎవరు?
జ: డా. రాజేంద్ర ప్రసాద్

ప్ర: మన దేశపు మొదటి ప్రధాన మంత్రి ఎవరు?
జ: పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ



# స్ఫూర్తి

అనగనగా, ఒక అందమైన అడవిలో ఎన్నో పక్షులు, జంతువులు కలిసిమెలిసి సంతోషంగా జీవించేవి.

ఒకరోజు ఆ అడవికి అకస్మాత్తుగా నిప్పు అంటుకుంది! మంటలు నెమ్మదిగా పెరుగుతూ, చెట్లు కాలిపోతూ, పొగతో ఆకాశం నిండిపోయింది.

పక్షులు, జంతువులు భయంతో తలో దిశగా పరుగులు తీశాయి. చిన్న జంతువులు, ఎగరలేని పక్షులు మంటల్లో చిక్కుకుని అల్లాడసాగాయి.

అప్పుడే ఒక చిన్న పిట్ట అక్కడే ఆగింది. అది పారిపోలేదు. తన చిన్న ముక్కుతో పక్కనే ఉన్న చెరువులోంచి కొంచెం నీటిని తీసుకొని, మంటల మీద చల్లడం మొదలుపెట్టింది.

ఆ దృశ్యం చూసిన ఒక కొంగ అంది "ఓసీ తిక్కదానా! నువ్వు అంత చిన్న పిట్ట. నీ ముక్కుతో కొంచెం నీరు తీసుకురావడం వల్ల ఈ పెద్ద మంటలు ఆరిపోతాయా? పో, నీ ప్రాణం కాపాడుకో!"

అప్పుడు ఆ చిన్న పిట్ట చిరునవ్వుతో అంది "నిజమే కొంగమ్మా, నా ఒక్కదానితో ఈ మంటలు ఆరిపోవు. కానీ చినుకు చినుకు కలిస్తే వానగా మారుతుంది కదా!

అడవిలోని అందరం చేయి చేయీ కలిపితే ఈ అడవిని తప్పకుండా కాపాడగలుగుతాం!" ఆ మాటలు విన్న కొంగ కాసేపు ఆలోచించింది. తర్వాత అంది "నిజమే పిట్టా! మనందరం కలిసి ప్రయత్నిద్దాం!"

తర్వాత పక్షులు, జంతువులు చెరువుకు పరిగెత్తాయి. వారికి వీలైన విధంగా, చేతనైనట్లు నీటిని తీసుకుని వచ్చి మంటల మీద చల్లసాగారు. కొద్దిసేపటికి మంటలు ఆరిపోయాయి.

అడవి మళ్లీ చల్లగా, ప్రశాంతంగా మారింది. చెట్లు ఊపిరి పీల్చాయి. పక్షులు పాటలు పాడాయి.

ఆ రోజు నుంచి ఆ చిన్న పిట్టను అందరూ "స్ఫూర్తి పిట్ట" అని పిలిచారు.

బి. పుష్ప శ్రీ,
ఆరవ తరగతి
బసినేపల్లి.



# పిల్లల హక్కులు గౌరవం కాదు – అది వారి జన్మ హక్కు!
















పిల్లల స్వరం వినిపించండి – అది న్యాయం కాదు, అవసరం!






# నీటిలో దాగి ఉన్న ప్లాస్టిక్ రహస్యం!

"అమ్మా! నీరు ఎందుకు అంత ముఖ్యమంటారు?" అని చిన్ని ఒక రోజు అడిగింది.

అమ్మ నవ్వుతూ "నీరు లేకుండా ఈ భూమ్మీద ఒక్క జీవి కూడా ఉండదు బంగారం!" అని చెప్పింది.

నీరు అంటే జీవం. భూమ్మీద మూడు భాగాలు నీరు, ఒక భాగం మాత్రమే భూమి ఉన్నది.
మన శరీరంలో కూడా 60% నీరు ఉంటుంది.

మనం తినకపోయినా కొంత కాలం బతుకుతాం కానీ నీరు లేకపోతే బతుకలేం.

మనం తాగే నీరు మన శరీరానికి ఆహారం, ఆక్సిజన్, ఆరోగ్యం .. అన్నీ అందిస్తుంది.
మూత్రం, చెమట ద్వారా చెడు పదార్థాలను బయటకు పంపించేది కూడా నీరే.



భూమి, గాలి, నీరు, ఆకాశం, అగ్ని ఈ ఐదు పంచభూతాలు.
ఇందులో నీరు చాలా ప్రత్యేకం.

నీరు మూడు రూపాల్లో ఉంటుంది.
1.మంచు (ఘనరూపం)
2.నీరు (ద్రవరూపం)
3.ఆవిరి (వాయు రూపం)

నీటిలో జీవం ఉత్సాహంగా ఉంటుంది. నదులు, చెరువులు, సముద్రాలు..ఇవన్నీ చాలా జీవుల ఇల్లు (నివాసాలు). చిన్న చేపలు, తాబేళ్లు, మొక్కలు అన్నిటికి నీరే ఆధారం.

మనిషి కూడా వ్యవసాయం, పరిశ్రమలు, రోజువారీ పనులు .. అన్నీ నీటి మీదే ఆధారపడి ఉంటాయి.
కానీ ఇప్పుడు నీరు ప్రమాదంలో ఉంది!









ఇప్పుడు నది దగ్గరికి వెళ్తే ఏమి కనిపిస్తుంది తెలుసా? ప్లాస్టిక్ సంచులు, బాటిల్లు, పూలమాలల చెత్త, షాంపూ ప్యాకెట్లు... ఇవన్నీ నీటిలో తేలుతూ ఉంటాయి!
ఇవి కాస్త కొంత కాలం తర్వాత "మైక్రో ప్లాస్టిక్" గా మారి నీటిలో కలిసిపోతాయి.

చిన్న చేపలు వాటిని తింటాయి, ఆ చేపలను మనం తింటాం..అలా ప్లాస్టిక్ మన శరీరంలోకి కూడా వస్తుంది.

## మనం చేయాల్సిందేమిటి?

నీటిని వృథా చేయకూడదు. ప్లాస్టిక్ వాడకం తగ్గించాలి. చెత్తను ఎక్కడపడితే అక్కడ వేయకూడదు. చెరువులు, నదులు శుభ్రంగా ఉంచాలి.

నీరు కేవలం ఒక పదార్థం కాదు, అది జీవనాధారం.
నీటిని కాపాడితేనే మన భవిష్యత్తు కాపాడినట్లే!
నీరు – ప్రకృతి ఇచ్చిన అమూల్యమైన బహుమతి.
కాపాడటం మనందరి కర్తవ్యం.





ఎన్. ముఖేష్ ,
కల్పవల్లి టీం .

# మా బడి

పల్లవి:
అదిగో నండి మా బడి నేర్పును,
చక్కని నడవడి బుద్ధిగ మేముంటాము

చరణం :1
శ్రద్ధగా చదువులు చదివెదమండి,
క్రమశిక్షణతో మెలిగెదమండి,
సంస్కారంతో నడిచెదమండి,
మంచి పనులు చేసెదమండి.

చరణం :2
చదువులు చక్కగా చదివెదమండి,
పాటలెన్నో విన్నామండి,
పంచతంత్రం చదివామండి,
జ్ఞానదీపం వెలిగిద్దామండి.

చరణం: 3
తప్పులు ఒప్పులు తెలిసినవండి,
తప్పటడుగులు వేయమండి,
అల్లరి పనులు విడిచామండి,
కలసికట్టుగా నిలిచెదమండి.

చరణం: 4
అజ్ఞానాన్ని తరిమెదమండి,
విజ్ఞానాన్ని సాధించేద్దామండి,
మన బడిలో నేర్చుకున్న జ్ఞానం,
ప్రకాశించే భవిష్యత్తండి



షర్మిల రెడ్డి. 8వ తరగతి ,
అవని బాలల సంఘం, ఆముదలకుంట

# శభాష్ – వెధవ

అనగనగా, ఒక సుందరమైన రాజ్యంలో జ్ఞానవంతుడు, దయగల మహారాజు ఉండేవాడు. ఆ రాజు తన సభామందిరంలో అప్పుడప్పుడు నృత్య ప్రదర్శనలు ఏర్పాటు చేసేవాడు.

ఆస్థాన నర్తకి అద్భుతంగా నృత్యం చేసేది. రాజు, మంత్రి, ప్రజలు అందరూ వచ్చి ఆ ప్రదర్శనను ఆస్వాదించేవారు. సభామందిరం దగ్గరలోనే ఒక పెద్ద ధనాగారం (సంపదల భవనం) ఉండేది.

ఆ ధనాగారానికి ఇద్దరు కాపలాదారులు ఉండేవారు. ఒకరి పేరు "శభాష్", మరొకరి పేరు "వెధవ". అవును! విచిత్రమైన పేర్లు కదా!

ఒక రోజు, రాజు ప్రత్యేక నృత్య ప్రదర్శన ఏర్పాటు చేశాడు. అందరూ ఆసక్తిగా చూడటానికి వచ్చారు. రాజు కూడా తన్మయత్వంతో నృత్యాన్ని చూస్తూ ఉండిపోయాడు. అయితే అక్కడే ఒక దొంగ కూడా ఉన్నాడు!

అతను చాలా రోజులుగా ధనాగారం దగ్గర పరిస్థితులు గమనిస్తూ, దొంగతనం చేసే సరైన సమయం కోసం ఎదురుచూస్తున్నాడు.

నృత్యం అద్భుతంగా సాగుతుండగా, రాజు మురిసిపోయి పెద్దగా "శభాష్!" అని అరిచాడు. అది విన్న శభాష్ అనే కాపలాదారు భావించాడు, "రాజు నన్నే పిలిచాడు!" అని. అతను వెంటనే పరుగెత్తుకుంటూ సభామందిరంలోకి వచ్చి, "చిత్తం మహాప్రభూ!" అంటూ వంగి నమస్కరించాడు.

రాజు ఆశ్చర్యపడి అన్నాడు "అరే! నిన్నెవరు పిలిచారు? నేను నర్తకిని చూసి 'శభాష్!' అన్నాను!" తర్వాత చిరునవ్వుతో రాజు అరిచాడు "వెళ్ళు వెధవ!"

"వెధవ!" అదే సమయంలో బయట ఉన్న రెండో కాపలాదారు వెధవ, రాజు తనను పిలిచాడని అనుకుని వెంటనే సభా మందిరంలోకి పరుగెత్తాడు!

ఇద్దరు కాపలాదారులు లోపలే ఉండగా, దొంగ ఆ అవకాశం వినియోగించుకున్నాడు!
ధనాగారం తలుపు విరగదీసి, లోపల ఉన్న రత్నాలు, బంగారం, వజ్రాలు అన్నీ తీసుకుని పారిపోయాడు.


కొద్దిసేపటికి "శభాష్" మరియు "వెధవ" తిరిగి వచ్చి చూసే సరికి ధనాగారం తలుపులు తెరచి ఉన్నాయి! లోపల ఖజానా ఖాళీ! ఇద్దరూ గట్టిగా అరిచారు. "దొంగలు పడ్డారు! దొంగలు పడ్డారు!" రాజు, సైనికులు పరుగెత్తుకుంటూ వచ్చారు.
అన్నీ చూసి రాజు నిట్టూర్చాడు.

"ఇది నా తప్పే. నేను ఆలోచించకుండా మాటలు పలికాను. నా మాటల వల్లే దొంగ తప్పించుకున్నాడు."

మాట అనేది బలమైన ఆయుధం. దాన్ని జాగ్రత్తగా ఉపయోగించాలి! ఎప్పుడు, ఎక్కడ, ఎలా మాట్లాడాలో తెలిసినవారు నిజమైన తెలివైనవారు.

the timbaktu collective
life, we celebrate you

# ప్రయోగం



హాయ్ పిల్లలు!

మన ప్రతి సంచికలో ఒక సైన్స్ ప్రయోగం ఇస్తున్నాము . మీరు అది బాగా చేస్తున్నారు.

ఈ సంచికలో మీ మెదడుకు ఇంకొంచెం పదును పెడదామని ఒక సైన్స్ కథను మీ ముందుకు ఇస్తున్నాం, దానిని చదివి ప్రయోగపూర్వకంగా మీరు చేసి, ఆ ప్రయోగ విధానాన్ని వచ్చే సంచికకు ఇస్తే దానిని ప్రచురిస్తాము.

కథ మొదలు పెడదామా!

ఒకసారి ఒక నిమ్మకాయ నీటిలో ఈదడానికి వెళ్ళిందంట కానీ నీరు చాలా తేలికగా ఉండడంతో అది మునిగిపోయింది.


అప్పుడు మిత్రుడైన ఉప్పునీటి దగ్గరికి వచ్చి ఇలా అంది. అయ్యో నీరు నువ్వు చాలా బలహీనంగా ఉన్నావు. నేను నీతో కలిసి పోతే నువ్వు బరువైన వస్తువులు కూడా మోసుకెల్ల గలవు అంది. వెంటనే ఉప్పు నీటిలో మునిగింది.

నీటికి ఎక్కడ లేని బలం వచ్చినట్టు అనిపించింది. తరువాత నిమ్మకాయ మళ్ళీ నీటిలో ఈదడానికివచ్చిందంట.

ఈసారి నీరు బలంగా ఉండి నిమ్మకాయను మోసేసింది నిమ్మకాయ సంతోషంగా పైకి తేలింది.

చూశారా!

నీటిలో ఉప్పు కలవక ముందు నిమ్మకాయ ఎందుకు మునిగింది? నీరు ఉప్పు ఇద్దరు కలవగానే ఏమైంది? ఆలోచించి ప్రయోగ విధానాన్ని రాస్తారని, ఆశిస్తున్నాము.



కింది బొమ్మ ఆధారంగా పదాలు, వాక్యాలు, కథ, గేయం....
మనకు నచ్చిన విధంగా రాద్దాము!

ఊహావిహారం

## బొమ్మల ఆధారంగా ఊహించి కథ రాయండి.



................................................

................................................

................................................

................................................

................................................

................................................

................................................

................................................

................................................

................................................

................................................

................................................



# పప్పీ సాహసం
# Puppy's Adventures

Once upon a time, there lived a small dog named Puppy.
ఒకప్పుడు పప్పీ అనే చిన్న కుక్క ఉండేది.

He lived with a little girl named Meenu. They were best friends!
అది మీనూ అనే చిన్న అమ్మాయితో ఉండేది. వాళ్లు మంచి స్నేహితులు!

Every evening, Meenu takes Puppy for a walk.  One day, they walked to the village pond.
ప్రతి సాయంత్రం మీనూ పప్పీని నడకకు తీసుకెళ్లేది. ఒక రోజు వాళ్లు గ్రామంలోని చెరువుకి వెళ్లారు.

The pond was full of beautiful lotus flowers.
Puppy sat near the pond and sniffed the flowers
చెరువులో అందమైన తామర పూలు తేలుతూ ఉన్నాయి. పప్పీ చెరువు దగ్గర కూర్చుని పూల వాసన చూసింది.

Suddenly, a frog jumped out of the pond and said, “Croak! Croak!”  Puppy got scared and ran behind Meenu.
హటాత్తుగా  ఒక కప్ప  చెరువులోంచి దూకి వచ్చి“క్రోక్! క్రోక్!” అంది.
పప్పీ భయపడి మీనూ వెనుక దాక్కున్నాడు.

The frog laughed and said, “Hi! Don't be scared.
I'm Hoppy. I live in this pond.”
I love to hop on these leaves.
కప్ప నవ్వి “హాయ్! భయపడవద్దు. నేను హాప్పీ. నేను ఈ చెరువులోనే ఉంటాను.” అంది. ఈ ఆకుల మీద దూకడం నాకు చాలా ఇష్టం!”

Puppy slowly came out and asked, “Can I take one of these lotus flowers?”
పప్పీ నెమ్మదిగా బయటికి వచ్చి “నేను ఈ తామర పూలలో ఒకటి తీసుకెళ్లవచ్చా?” అడిగాడు.
Hoppy smiled and gave him a flower.
హాప్పీ నవ్వి ఒక తామర పువ్వు ఇచ్చింది.

“Let's be friends! We can play together.”
Puppy took the flower and gave it to Meenu.
మనం ఇద్దరం  స్నేహితులం అవుదాం! కలసి ఆడుకుందాం.” అని పప్పీ ఆ పువ్వును తీసుకుని మీనూకి ఇచ్చినది.

Meenu smiled and hugged Puppy. They thanked Hoppy and went home happily.
వాళ్లు హాప్పీకి ధన్యవాదాలు చెప్పి సంతోషంగా ఇంటికి వెళ్లారు. మీనూ నవ్వి పప్పీని కౌగిలించుకుంది.

From that day, Meenu, Puppy, and Hoppy played together near the pond every evening.
ఆ రోజు నుండి మీనూ, పప్పీ, హాప్పీ చెరువు దగ్గర ప్రతి సాయంత్రం కలసి ఆడుకున్నారు.

Friendship can start with a smile and a kind heart.
ఒక చిరునవ్వుతో, మంచి మనసుతో స్నేహం మొదలవుతుంది.



- Poornima(పూర్ణిమ)
చిగురు టీం, టింబక్టు కలెక్టివ్

the timbaktu collective
life, we celebrate you

కింది లాజికల్ రీజనింగ్ చదివి, ఆలోచించి సరైన దానిని ఎంపిక చేద్దాం!
మీకు తెలియని వాటిని అడిగి తెలుసుకుందాం, అలానే వదిలేయకూడదు.



Logical Reasoning

# లాజికల్ రీజనింగ్

1. క్రింది వాటిలో పొలుసులు లేని జీవి ఏది. ( )
ఏ) పాము బి) చేప సి) కప్ప డి) కోడి

2. క్రింది వాటిలో గడ్డి తినని జీవి ఏది. ( )
ఏ) ఆవు బి) మేక సి) గుర్రం డి) కుక్క

3. క్రింది వాటిలో రాజధాని కాని నగరం ఏది. ( )
ఏ) కోయంబత్తూరు బి) హైదరాబాద్
సి) ముంబాయి డి) ఢిల్లి

4. క్రింది వాటిలో అష్టదిగ్గజ కవులలో కాని వారు ఎవరు. ( )
ఏ) అల్లసాని పెద్దన బి) గౌతమి పుత్రుడు
సి) నంది తిమ్మన డి) యాదగిరి మల్లన.

5. ఒక రహస్య భాషలో PUBLIC అనే పదాన్ని CILBUP అని కోడ్ గా రాసిన DEMAND అనే పదాన్ని ఎలా కోడ్ చేస్తారు ? ( )
ఏ ) MANDEM బి) DDEMAN
సి) DNAMED డి) EMANDD

6. ఒక రహస్య భాష లో CAT ను 9 గా రాసిన TUBE ను 16 గా కోడ్ చేసిన APPLES ను ఏ విధంగా కోడ్ చేస్తారు ? ( )
ఏ) 36 బి) 38 సి) 40 డి) 42.

7. ఒక రహస్య భాషలో SAINTSను ASNISTగా రాసిన COMBOS ను ఎలా కోడ్ చేస్తారు ? ( )
ఏ ) OMBOSC బి) BOSCOM
సి) COMBOS డి) OCBMSO

8. క్రింది వాటిలో దిక్కులు కాని దానిని ఎంచుకోండి ( )
ఏ) తూర్పు బి) ఆగ్నేయం
సి) పడమర డి) దక్షిణం.

9. క్రింది వాటిలో సరి కాని దానిని ఎంచుకోండి ( )
ఏ) పెన్ను బి) బలపం సి) బ్రెష్ డి) పెన్సిల్

10 . క్రింది వాటిలో సరి కాని దానిని ఎంచుకోండి ( )
ఏ) సర్వేపల్లి రాధాకృష్ణన్ బి) రాజశేఖర్ రెడ్డి
సి) చంద్రబాబు నాయుడు డి) నాదెండ్ల భాస్కర రావు

11. క్రింది వాటిలో సరి కాని దానిని ఎంచుకోండి ( )
ఏ) ఆదివారం బి) సోమవారం
సి) మంగళవారం డి) జనవరి


12. క్రింది వాటిలో సరి కాని దానిని గుర్తించండి ( )
ఏ) థర్మో మీటర్ బి) స్టెతస్ స్కోప్
సి) లాక్టో మీటర్ డి) సిగ్మో మానో మీటర్

13. "హాని" కి వ్యతిరేక పదం ( )
ఏ) దెబ్బ బి) ఉపయోగపడు
సి) పనికిరాని డి) ప్రమాదం

14. క్రింది వాటిలో సరి కానిది ( )
ఏ) కాక్ బి) బాల్ సి) బాట్ డి) వికెట్స్

15 క్రింది వాటిలో సరి కానిది ( )
ఏ) గుండె బి) ఊపిరి తిత్తులు
సి) మూత్ర పిండాలు డి) ముక్కు

కె.రమేష్, గణితం ఉపాధ్యాయులు , చిగురు టీం





# ఇంగ్లీష్ - వింగ్లీష్

## Why = ఎందుకు

ఏదైనా విషయం ఎందుకు జరుగుతుందో తెలుసుకోవాలంటే "Why-ఎందుకు" అనే పదాన్ని వాడతాం. ఇది మనకు కారణం తెలుసుకోవడానికి సహాయపడుతుంది.

## Examples :

Why is the sky blue?
ఆకాశం నీలంగా ఎందుకు ఉంటుంది?
Why is it raining?
వర్షం ఎందుకు పడుతుంది?
Why is the moon round?
చంద్రుడు వృత్తాకారంలో ఎందుకు ఉంటాడు?
Why is the sun hot?
సూర్యుడు వేడిగా ఎందుకు ఉంటాడు?

Why are leaves green?
ఆకు పచ్చగా ఎందుకు ఉంటుంది?
Why are you late to class?
నీవు తరగతికి ఆలస్యంగా ఎందుకు వచ్చావు?
Why are the stars shining?
నక్షత్రాలు ఎందుకు ప్రకాశిస్తున్నాయి?

Why do we  go to school?
మనం పాఠశాలకు ఎందుకు వెళ్ళాలి?
Why do we brush our teeth every day?
మనం రోజూ పళ్ళు ఎందుకు తోముకోవాలి?
Why do ants walk in a line?
చీమలు వరుసగా ఎందుకు నడుస్తాయి?

## Quick Grammar Tip:

Why do + plural noun / we / you ... ?
Why does + he / she / it ... ?
Why is + noun / thing ... ?
Why are + plural noun / you ... ?

## కింది వాక్యాలను వీలైనన్ని ఎక్కువ సార్లు పైకి చదవండి

Exercise :

| | | | | |
|---|---|---|---|---|
| Why | do | I | go | ? |
| | | you | write | |
| | | we | sleep | |
| | | they | read | |
| | | | walk | |
| | | | speak | |

మీరు ఇలాంటి వాక్యాలు రాయడానికి ప్రయత్నం చేసి చూడండి.

______________________________

______________________________

______________________________

______________________________

______________________________

______________________________

Exercise :

| | | | | |
|---|---|---|---|---|
| Why | does | she | go | ? |
| | | he | write | |
| | | it | sleep | |
| | | rani | read | |
| | | raju | walk | |
| | | | speak | |

______________________________

______________________________

______________________________

______________________________

______________________________

______________________________





సి.ప్రణతి, ఏడవ తరగతి,
బృందావనం బాల సంఘం



ఎస్.దినేష్, ఆరవ తరగతి,
అంబేద్కర్ బాల సంఘం, రొద్దం



కే.శిరీష, 9వ తరగతి,
ప్రగతి బాలల సంఘం, బండ్లపల్లి



జి. బృందా, నాలుగవ తరగతి, వెంకటరెడ్డి పల్లి






ఎస్. జస్వంత్, ఆరో తరగతి,
పాలవెల్లి బాలల సంఘం



డి.ప్రవీణ్ తేజ్, ఐదవ తరగతి,
కల్లు కుంట, భారతమాత బాలల సంఘం






యూ. రాధిక, ఏడవ తరగతి,
శేషాపురం, తాబేలు



యశో సాగర్, ఏడవ తరగతి బి2బి



హెచ్. భార్గవ్, ఐదవ తరగతి,
ఆర్ నాగిరెడ్డిపల్లి, సీతాకోకచిలుక



సుజిత్, పి కొత్తపల్లి.
శ్రీ పెద్దమ్మతల్లి బాలల సంఘం



డి. జ్యోతి, ఎనిమిదో తరగతి,
యూపీ కొట్టాల, ప్రకృతి బాలల సంఘం




డి. శరణ్య, ఏడవ తరగతి,
కుర్లపల్లి, పావురం బాలల సంఘం





మైథిలి, ఆరవ తరగతి,
ప్రకృతి బాలల సంఘం



శ్రీ వైష్ణవి, ఏడవ తరగతి ,మావుటూరు
చిరుత బాలల సంఘం





శ్రావణి, నాగలూరు,
సీతాకోక బాలల సంఘం




కె.ఎన్. భాను తేజ, ఏడవ తరగతి



మేఘన




ఏ.రుచిత ఏడవ తరగతి.
తాబేలు బాల సంఘం శేషాపురం




డి.లహరిక, 9వ తరగతి,
అంబేద్కర్ బాలల సంఘం, సికేపల్లి




లక్ష్మి, 5వ తరగతి, కుంటిమద్ది,
బాలగంగాధర్ తిలక్




గర్షిత, బస్నేపల్లి ,
బృందావనం బాలల సంఘం





# ఋతువులు మారినప్పుడు

By Vikalp Sangam Curators
on August 19, 2025

ఒక రోజు చిన్నారి అరుణ తన అమ్మతో తోటలో తిరుగుతున్నది. చెట్లు పచ్చగా ఎదుగుతున్నాయి, కొన్నింటికి అందమైన పూలు పూశాయి.

అరుణ ఆశ్చర్యంగా "అమ్మా! ఈ చెట్లు ఎప్పుడు పూలు పూస్తాయో ఎలా తెలుసుకుంటాయి?" అని అడిగినది.

అమ్మ నవ్వుతూ.. "చాలా మంచి ప్రశ్న రా! చెట్లు మనలాగే ఋతువులను గమనిస్తాయి. వాతావరణం మారితే అవి కూడా మారతాయి. వేసవిలో కొన్ని చెట్లు పూలు పూస్తాయి, వర్షాకాలంలో పళ్ళు ఇస్తాయి, చలికాలంలో విశ్రాంతి తీసుకుంటాయి. ఇలా ప్రకృతి ఒక పెద్ద గడియారంలా పనిచేస్తుంది." అని చెప్పింది.

అమ్మకు తోటలోని చెట్లను చూపిస్తూ "చూడు అరుణ. జపాన్‌లోని సకురా చెట్లు ఇప్పుడు ముందుగానే పువ్వులు పూస్తున్నాయి. మన దగ్గర మామిడి, పనస, లబర్నం (కంచనము) చెట్లు కూడా వాతావరణానికి అనుగుణంగా తమ సమయాన్ని మార్చుకుంటున్నాయి."అన్నది.

అరుణ ఆశ్చర్యపోయి "అంటే చెట్లు కూడా వాతావరణాన్ని గమనిస్తాయా?" అని అడిగినది. "అవును రా! భూమి వేడి పెరిగినందున వేసవి ఎక్కువ అవుతోంది. అందుకే కొన్ని చెట్లు ముందుగానే పూలు పూస్తున్నాయి. కానీ ఇది తేనెటీగలు, పక్షులకి కష్టం కలిగిస్తుంది. ఎందుకంటే అవి పూలపైనే ఆధారపడతాయి."

అమ్మ ఫోన్ చూపించి "ఇదిగో సీజన్‌వాచ్' అనే ప్రాజెక్టు. ఇందులో పిల్లలు, ఉపాధ్యాయులు చెట్ల పువ్వులు, పళ్ళు ఎప్పుడు వస్తున్నాయో గమనించి నమోదు చేస్తారు. ఫోటో తీసి పంపవచ్చు. 2010 సంవత్సరం నుండి ఇప్పటివరకు 1.5 లక్షల చెట్లపై 8.5 లక్షల గమనింపులు చేయబడ్డాయి!" అని చెప్పింది.

అరుణ కళ్ళలో ఒక వెలుగుతో, ఆనందంగా.. "అంటే నేను కూడా శాస్త్రవేత్త అవ్వచ్చా?"అన్నది.

"తప్పక!" అని అమ్మ నవ్వింది.
"ఇదే ప్రజా విజ్ఞానం అందరూ కలిసి ప్రకృతిని అర్థం చేసుకోవడం." అని అమ్మ చెప్పింది.





"గత కొన్నేళ్లలో మామిడి చెట్లు వేడి రోజుల్లో పూలు పూస్తున్నాయి, వర్షాకాలంలో పళ్ళు ఇస్తున్నాయి. కంచనము చెట్లు ఉగాది పండుగ కంటే వారం ముందే పూలు పూయడం మొదలుపెట్టాయి. ఇలా చెట్లు మనకు వాతావరణ మార్పుల గురించి చెబుతున్నాయి."
అమ్మ అరుణ వైపు చూసి "ప్రతి చెట్టు మనకు ఒక కథ చెబుతుంది రా ! 'ప్రకృతిని గమనించు, దానిని ప్రేమించు.'" అని మృదువుగా చెప్పింది.

అరుణ ఆనందంగా చెట్టును ఆలింగనం చేసుకుని "అమ్మా! ఇకనుంచి నా తోటలోని చెట్లన్నీ గమనిస్తాను. వాటి పువ్వులు, పళ్ళు ఎప్పుడు వస్తాయో రాసుకుంటాను."అనినది. అమ్మ చిరునవ్వు తో "అదే నిజమైన శాస్త్రవేత్త పనిరా! చెట్లతో స్నేహం చేయడం నేర్చుకో! అదే మన భూమిని కాపాడే మార్గం." అన్నది. ప్రకృతిని ప్రేమించండి, గమనించండి, అర్థం చేసుకోండి! భూమి భవిష్యత్తు మన చేతుల్లోనే ఉంది!

సహకారం : బబ్లూ గంగూలి, టింబక్టు కలెక్టివ్












చిరునామా : టింబక్టు కలెక్టివ్, మోడల్ స్కూలు దగ్గర, చెన్నేకొత్త పల్లి(గ్రా)(పో)(మం), శ్రీ సత్యసాయి(జిల్లా), ఆంధ్రప్రదేశ్- 515 101

టింబక్టు కలెక్టివ్
చైల్డ్ లైన్ నెంబరు
9704039108

the timbaktu collective
life, we celebrate you